JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రభాత జయభేరి

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి I శుక్రవారం 02-01-2026
Medchal - Malkajgiri I Friday 02-01-2026

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

Follow: jayabherinews

సంపుటి : 02 I సంచిక : 217
పేజీలు : 8 I వెల : 5
Vol. 02 I Issue 217 I Pages : 8 I ₹: 5

విలేకర్లు కావలెను

మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...

9391 544 889
call me

jayabheripaper@gmail.com



## యాదాద్రిలో ఏం జరుగుతోంది

- ఈవో వెంకట్రావు రాజీనామాపై ఎన్నో అనుమానాలు
- అధికారులకు కొరరాని కొయ్యగా మారిన వెంకట్రావు
- రాజకీయ ఒత్తిళ్లే రాజీనామాకు కారణమంటూ జోరుగా ప్రచారం
- కొంతకాలంగా ఈవో, స్థానిక ఎమ్మెల్యే మధ్య విభేదాలున్నాయంటూ వార్తలు

2 లో




# జిల్లాల పునర్విభజన ప్రక్రియకు కసరత్తు

- గ్రేటర్ హైదరాబాద్ మ్యాప్‌లో పెను మార్పులు
- మల్కాజిగిరిలోకి కీలక మండలాలు
- మేడ్చల్- మల్కాజిగిరి విస్తరణ
- హైదరాబాద్ లో మరో జిల్లా..
- రెండుగా రంగారెడ్డి జిల్లా

**హైదరాబాద్, జనవరి 1 :**
తెలంగాణ రాజధాని భాగ్యనగరం మరో చారిత్రాత్మక మార్పునకు సిద్ధమవుతోంది. కేవలం భౌగోళికంగానే కాకుండా పాలనాపరంగా కూడా హైదరాబాద్ ముఖ చిత్రాన్ని మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పోలీస్ కమిషనరేట్లు, జిల్లాల సరిహద్దులు వేర్వేరుగా ఉండటం వల్ల తలెత్తుతున్న పాలనాపరమైన చిక్కులకు ముగింపు పలకాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఈ మేరకు జిల్లాల పునర్విభజన ప్రక్రియకు సంబంధించిన కసరత్తు వేగవంతమైంది. ప్రస్తుతం గ్రేటర్

...మిగతాది 2 లో

# తెలంగాణ పాలిట మరణశాసనం



*జూరాల వద్ద నిర్మించాల్సిన పాలమూరు - రంగారెడ్డి పథకాన్ని శ్రీశైలం బ్యాక్ వాటర్ కు మార్చడం కేసీఆర్ చేసిన చారిత్రక తప్పిదం. కృష్ణా జలాల్లో ఉమ్మడి ఏపీకి కేటాయించిన 811 టీఎంసీలలో రాష్ట్ర విభజన తర్వాత పరివాహక ప్రాంతం ప్రకారం తెలంగాణకు 79 శాతం వాటా డిమాండ్ చేయాల్సిన కేసీఆర్ ప్రభుత్వం కేవలం 299 టీఎంసీలకు ఒప్పుకుని సంతకాలు చేయడం దక్షిణ తెలంగాణ పాలిట మరణశాసనంగా మారింది.*

**హైదరాబాద్, జనవరి 1 :**
కృష్ణా, గోదావరి నదీ జలాలపై తెలంగాణ రాష్ట్ర హక్కులను కాపాడటంలో ఎక్కడా రాజీ పడేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నీటి హక్కులను కాపాడుకోవడంలో గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుకుంటూ ప్రభుత్వం వ్యూహాత్మకంగా ముందుకు వెళుతోందని చెప్పారు.
కృష్ణా, గోదావరి నదీ జలాలు, పెండింగ్ ప్రాజెక్టులపై జ్యోతీరావు పూలె ప్రజాభవన్‌లో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు, సలహాదారులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పందిస్తూ, కృష్ణా, గోదావరి బేసిన్లలో గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దడానికి ప్రభుత్వం నిబద్ధత, క్రమశిక్షణతో కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. నదీ జలాల విషయంలో సమగ్ర సమాచారాన్ని శాసనసభ ముందు ఉంచనున్నట్టు చెప్పారు. నదీ జలాల్లో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలన్న ఆలోచనతో తప్ప రాజకీయ లబ్ది పొందాలన్న ఆలోచన లేదన్నారు. కృష్ణా జలాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 811 టీఎంసీలను కేటాయించారని, రాష్ట్రం విడిపోయిన తర్వాత ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీ చాలని అప్పటి ప్రభుత్వం అంగీకరించిందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. అంతర్జాతీయ జల

...మిగతాది 2 లో



# కేంద్ర, రాష్ట్రం దాడులు చేస్తున్నాయి

**హైదరాబాద్, జనవరి 1 :**
క్యాలెండర్‌లో తేదీలు, సంవత్సరాలు మారుతున్నాయని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేసిన ప్రజల జీవితాల్లో మాత్రం మార్పు రావడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జీవితాల్లో మార్పులు ఏమోగానీ, తెలంగాణ రాకముందు రోజులు మళ్లీ కనిపిస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ భవన్‌లో ఆయన బీఆర్ఎసస్ పార్టీ నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రం రెండు సంవత్సరాలుగా అభివృద్ధి వైపు కాకుండా తిరోగమనం వైపు ప్రయాణిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడక ముందు, కేసీఆర్ ముఖ్యమంత్రి కాకముందు ఉన్న పరిస్థితులు తిరిగి వస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతులు యూరియా

...మిగతాది 2 లో

# అమరావతిపై జాతీయ మీడియా స్టోరీలు



2 లో

- హైకోర్టు, శాసనసభ, సచివాలయం, హెచ్ఓడీ టవర్ల వంటి రూ. 56,000 కోట్ల విలువైన ప్రాజెక్టుల పనులు తిరిగి మొదలయ్యాయి
- అమరావతిలో రెండో దశ భూ సమీకరణకు కూడా శ్రీకారం
- అమరావతిని అమెరికాలోని సిలికాన్ వ్యాలీ తరహాలో 'క్వాంటమ్ వ్యాలీ'గా అభివృద్ధి చేయాలనే ప్రణాళిక
- 2028 మార్చి నాటికి ఈ పనులు పూర్తిచేస్తామని సీఎం ధీమా

**విజయవాడ, జనవరి 1 :**
2025 సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌కు ఒక కొత్త అధ్యాయాన్ని లిఖించింది. రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చిన తెలుగు దేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం... అమరావతి రాజధాని నిర్మాణ పనులను పునఃప్రారంభించడం, భారీ పెట్టుబడులను ఆకర్షించడం, ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా ప్రయాణం వంటి కీలక పరిణామాలకు ఈ ఏడాది సాక్ష్యంగా నిలిచింది. ఎన్నికల హామీకి అనుగుణంగా రాజధాని పనులను పట్టాలెక్కించడం ఈ ఏడాదికే తలమానికంగా నిలిచింది. ఈ మేరకు జాతీయ మీడియా సంస్థ ఐఏఎన్ఎస్ ఓ కథనం వెలువరించింది. దాదాపు పదేళ్ల క్రితం ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన అమరావతి పనులను, 2025 మే 2న ఆయన చేతుల మీదుగానే మళ్లీ ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన కలల ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముందుకు తీసుకెళ్తున్నారు. హైకోర్టు, శాసనసభ, సచివాలయం, హెచ్ఓడీ టవర్ల వంటి రూ. 56,000 కోట్ల విలువైన ప్రాజెక్టుల పనులు తిరిగి మొదలయ్యాయి. 2028 మార్చి నాటికి ఈ పనులు పూర్తిచేస్తామని సీఎం ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# భారీగా పెరిగిన కమర్షియల్ గ్యాస్



**హైదరాబాద్, జనవరి 1 :**
కొత్త సంవత్సరం ప్రారంభంతోనే సామాన్యులకు ధరల పెరుగుదల రూపంలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. నూతన సంవత్సరంలో మొదటి రోజే ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరలను భారీగా పెంచాయి. జనవరి 1, 2026 నుంచి దేశవ్యాప్తంగా 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధరలు రూ. 111 వరకు పెరిగాయి.హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నైతో సహా అన్ని ప్రధాన నగరాల్లో కొత్త ధరలు అమలులోకి వచ్చాయి. అయితే, 14 కిలోల గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్ ధరల్లో ప్రస్తుతం ఎటువంటి మార్పు లేకపోవడం ఊరటనిచ్చే అంశం.ఆయిల్ మార్కెటింగ్

...మిగతాది 2 లో



# అస్త్రాలు.. శస్త్రాలు.. రెడీ

**హైదరాబాద్, జనవరి 1 :**
బహిరంగ సభ అయినా.. మీడియా సమావేశం అయినా.. చిట్ చాట్ అయినా.. సందర్భం ఏదైనా మాజీ సీఎం కేసీఆర్ పేరు ఎత్తకుండా సీఎం రేవంత్ రెడ్డి ఉండలేరు. పోనీ కేసీఆర్ పేరు తీసుకుని వదిలేస్తారా అంటే..ఎడాపెడా మాటలు తూటాలు పేలుస్తారు. బహిరంగ సభలు, మీడియా సమావేశాల్లో కేసీఆర్‌ను ఉద్దేశించి రేవంత్ మాట్లాడుతున్న మాటలకు ఇప్పటికే బీఆర్ఎస్ క్యాడర్, లీడర్లు, కేసీఆర్ అభిమానులు హర్ట్ అవుతున్నారట. అలాంటిది కేసీఆర్ అసెంబ్లీకి వస్తే..వివిధ అంశాలపై చర్చ సందర్భంగా కేసీఆర్‌పై నోరుజారకుండా ఉంటారా.? ఇదే ఇప్పుడు బీఆర్ఎస్ నేతలను ఆందోళనకు గురిచేస్తున్న అంశమట. కేసీఆర్‌ను అవమానించేందుకే అసెంబ్లీకి రావాలని

...మిగతాది 2 లో

# గొడ్డళ్లు, కత్తులు.. ఉచిత బహిరంగ ఆయుధాల పంపిణీ

2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## జిల్లాల పునర్విభజన ప్రక్రియకు కసరత్తు

హైదరాబాద్ పరిధిలో పోలీస్ కమిషనరేట్ల హద్దులు ఒకలా, రెవెన్యూ జిల్లాల హద్దులు మరోలా ఉన్నాయి. దీని వల్ల శాంతిభద్రతల పరిరక్షణలోనూ, రెవెన్యూ సేవల్లోనూ సమన్వయ లోపం ఏర్పడుతోంది. దీనిని అధిగమించడానికి కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్‌తోపాటు హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పరిధిని ప్రాతిపదికగా తీసుకొని జిల్లాల సరిహద్దులను మార్చాలని ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు ఇప్పటికే క్షేత్రస్థాయి వివరాల సేకరణలో నిమగ్నమయ్యారు. ఉన్న హైదరాబాద్ జిల్లా పరిధిలో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి. నగరం మధ్యలో ఉన్న 16 మండలాల్లో కొన్నింటిని ఇతర జిల్లాల్లోకి మార్చడం ద్వారా పాలనను సులభతరం చేయనున్నారు.

**మల్కాజిగిరిలోకి కీలక మండలాలు**

సికింద్రాబాద్ పరిధిలోకి తిరుమలగిరి, మారేడ్‌పల్లి మండలాలను మల్కాజిగిరి జిల్లాలోకి చేర్చనున్నారు. బేగంపేట మార్పు; అమీర్‌పేట మండలంలోని కీలకమైన బేగంపేట ప్రాంతం కూడా మల్కాజిగిరిలోకి మార్చాలని చూస్తున్నారు.

**హైదరాబాద్ విస్తరణ**

హైదరాబాద్‌జిల్లా సరిహద్దులు శంషాబాద్, రాజేంద్రనగర్ వైపు విస్తరించనున్నాయి. అయితే సదరు మండలాల్లో జీహెచ్ఎంసీ పరిధి ఎంత వరకు ఉంటుందో అంత వరకు మాత్రమే హైదరాబాద్ జిల్లాలోకి వస్తుంది.

**మేడ్చల్- మల్కాజిగిరి విస్తరణ**

మల్కాజిగిరి జిల్లా ఇప్పుడు మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధి ఎంత వరకు ఉందో అంత వరకు విస్తరిస్తారు. రంగారెడ్డి జిల్లాలోని సరూర్‌నగర్, హయత్ నగర్ మండలాలు ఇకపై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో కలవనున్నాయి. అంటే ఈ లెక్క ప్రకారం ఎల్బీ నగర్, కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గాలు పూర్తిగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోకి రానున్నాయి.

**రెండుగా రంగారెడ్డి జిల్లా**

పరిపాలన సౌలభ్యం కోసం రంగారెడ్డి జిల్లాను రెండుగా విభజించనున్నారు. ఐటీ హబ్‌లు, భారీ పరిశ్రమలు, గేటెడ్ కమ్యూనిటీలతో ఉన్న ప్రాంతాలను ఒక జిల్లాగా, గ్రామీణ ప్రాంతాలను మరో జిల్లాగా మార్చనున్నారు. సైబర్‌రాబాద్‌పోలీస్ కమిషనరేట్ పరిధి మొత్తాన్ని కలిపి రంగారెడ్డి అర్బన్ జిల్లాగా మార్చనున్నారు. కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిని రంగారెడ్డి రూరల్ జిల్లాగా మారుస్తారు. ఇందులో షాద్‌నగర్, శంషాబాద్ రూరల్, చేవెళ్ల, ఆమనగల్లు, మహేశ్వరం వంటి మండలాలు ఉంటాయి. ఈ భారీ మార్పులకు సంబంధించిన డ్రాఫ్ట్ త్వరలోనే విడుదల కానుంది. 2027లో జనాభా లెక్కల కంటే ముందే ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు సెన్సస్‌జరగనుంది. జనవరి లోపు పునర్విభజన ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## తెలంగాణ పాలిట మరణశాసనం

వివాదాల ఒప్పందాల ప్రకారం నది పరీవాహన ప్రాంతం మేరకు తెలంగాణకు 71 శాతం, ఆంధ్రప్రదేశ్‌కు 29 శాతం మేరకు నీటి వాటా దక్కాల్సి ఉండగా, గత ప్రభుత్వం హయాంలో అందుకు భిన్నంగా ఏపీకి 66 శాతం, తెలంగాణకు 34 శాతం జలాలకు అంగీకరించారని చెప్పారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు నీటిని తీసుకునే పాయింటును జూరాల నుంచి శ్రీశైలం బ్యాక్ వాటర్‌కు మార్చడం వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ 13 టీఎంసీ తరలిస్తుంటే, తెలంగాణ 2.5 టీఎంసీ మాత్రమే తీసుకోగలుగుతుంది. ప్రాజెక్టును మార్చడం వల్ల లిఫ్టులు, పంపులు పెరిగాయే తప్ప ప్రయోజనం లేదన్నారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి కనీసం 2.5 టీఎంసీ నీటిని తరలించే మౌలిక సదుపాయాలు కూడా తెలంగాణకు లేవన్నారు. శాసనసభలో సమగ్ర సమాచారం అందిస్తామని, పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఏడేండ్ల వరకు అసలు డీపీఆర్ సమర్పించకుండానే 27 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారని చెప్పారు. డీపీఆర్ రూపొందించకపోవడంతో దానికి పర్యావరణ అనుమతులు కూడా రాలేదని, పర్యావరణ అనుమతులు లేకుండా ప్రాజెక్టు నిర్మిస్తున్నారని న్యాయస్థానాల్లో కేసులు వేశారని అన్నారు. దాంతో అప్పటి ప్రభుత్వం పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు సాగునీటి ప్రాజెక్టు కాదని, 7.15 టీఎంసీల సామర్థ్యంతో తాగునీటి కోసం ప్రాజెక్టు నిర్మిస్తున్నామని సుప్రీంకోర్టులో అఫిడవిట్ సమర్పించారని గుర్తుచేశారు. తెలంగాణ నీటి హక్కులను దక్కించుకోవడానికి గతంలోనే అనేక వేదికల్లో రాష్ట్ర వాదన బలంగా వినిపించాల్సి ఉండగా, గత పాలకులు ఆ పని చేయలేదని చెప్పారు. కృష్ణా, గోదావరి జలాల విషయంలో కొన్ని అపోహలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అందుకే శాసనసభ ముందు సమగ్ర వివరాలను అందించబోతున్నట్టు చెప్పారు. రాష్ట్రానికి కీలకమైన ఈ అంశాలపై చర్చ సందర్భంగా సభ్యులందరూ పాల్గొనాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

## అమరావతిపై జాతీయ మీడియా స్టోరీలు

ఇదే క్రమంలో అమరావతిలో రెండో దశ భూ సమీకరణకు కూడా శ్రీకారం చుట్టారు. అమరావతిని అమెరికాలోని సిలికాన్ వ్యాలీ తరహాలో 'క్వాంటమ్ వ్యాలీ'గా అభివృద్ధి చేయాలనే ప్రణాళికలను ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహంలో విశాఖపట్నంలో గూగుల్ తన అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడం ఒక మైలురాయిగా నిలిచింది. ఐఏఎన్ఎస్ వార్తా సంస్థ తన కథనంలో పేర్కొన్న ప్రకారం, ఈ పరిణామం విశాఖ రూపురేఖలను మార్చేస్తుందని ఐటీ మంత్రి నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు. గూగుల్ ఐదేళ్లలో పెట్టనున్న 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 1.88 లక్షల మందికి ఉపాధి లభించనుంది. గత 16 నెలల్లో రాష్ట్రం 120 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 10 లక్షల కోట్లు) పెట్టుబడులను ఆకర్షించిందని ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవల విశాఖలో జరిగిన సీఐఐ సదస్సులో ఏకంగా రూ. 13.25 లక్షల కోట్ల పెట్టుబడులతో 610 ఎంఓయూలు కుదిరాయి.రాష్ట్రంలో మూడు ఆర్థిక కారిడార్లను అభివృద్ధి చేస్తూ 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీని తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. విశాఖపట్నం, అమరావతి, రాయలసీమ ప్రాంతాల్లో ఈ కారిడార్లు ఏర్పాటు కానున్నాయి. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించాలన్న 'సూపర్ సిక్స్' హామీని నిలబెట్టుకునే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.సంక్షేమ రంగంలోనూ ప్రభుత్వం తనదైన ముద్ర వేసింది. 'తల్లికి వందనం' పథకం కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ. 10,090 కోట్లు అందించారు. ఆగస్టు 15న ప్రారంభించిన 'స్త్రీ శక్తి' పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. అలాగే, 'అన్నదాత సుఖీభవ' కింద 46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 6,310 కోట్లు జమ చేశారు. ఎన్టీఆర్ భరోసా కింద 63 లక్షల మందికి ఏటా రూ. 33,000 కోట్ల పింఛన్లు అందిస్తున్నారు.పరిపాలనలో పారదర్శకత కోసం వాట్సాప్ గవర్నెన్స్, విపత్తుల నిర్వహణలో డేటా ఆధారిత నిర్ణయాలు వంటి ఆధునిక పద్ధతులను ప్రభుత్వం అనుసరిస్తోంది. 2029 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దే లక్ష్యంతో 'పీ4' (పబ్లిక్‌ప్రైవేట్‌పీపుల్ పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని ప్రారంభించడం ఈ ఏడాదిలోని మరో విశేషం. మొత్తం మీద 2025 సంవత్సరం అభివృద్ధి, సంక్షేమం, భవిష్యత్ ప్రణాళికలతో ఏపీకి ఒక బలమైన పునాది వేసింది.

## కేంద్ర, రాష్ట్రం దాడులు చేస్తున్నాయి

కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్రంతో, సమైక్యవాదులతో కేసీఆర్ నాయకత్వంలో 14 సంవత్సరాలు పోరాటం చేసి తెలంగాణ సాధించామని అన్నారుకేసీఆర్ పదేళ్ల కాలంలో తెలంగాణలో అభివృద్ధి పరుగులు పెట్టిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలు సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బలంగా గళమెత్తారని కేటీఆర్ అన్నారు. గెలుపోటములు శాశ్వతం కాదని, తాత్కాలికమని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం, గులాబీ జెండా శాశ్వతమని అన్నారు. ఇతర పార్టీలకు తెలంగాణ రాజకీయాలు ఒక ఆట అయితే, బీఆర్ఎస్‌కు సంక్షేమం, అభివృద్ధి ముఖ్యమని అన్నారు.కేంద్రం, రాష్ట్రం కలిసి, రెండు పార్టీలు ఒకటై బీఆర్ఎస్‌పై దాడి చేస్తున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజల దీవెన, దైవ ఆశీర్వాదం ఉన్నంతకాలం ఎవరూ ఏమీ చేయలేరని ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్‌ను అణచివేయడం ఎవరికీ సాధ్యం కాదని కేటీఆర్ అన్నారు. 2028లో తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడటమే బీఆర్ఎస్ లక్ష్యమని, అదే తమ ధ్యేయమని, ఆ దిశగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# గొడ్డళ్లు, కత్తులు..

# ఉచిత బహిరంగ ఆయుధాల పంపిణీ

- ఢిల్లీ షాలిమార్ గార్డెన్స్ వేదికగా ఆయుధాల పంపిణీ...
- ఉచిత ఆయుధాల పంపిణీ చేసిన "హిందూ రక్షదల్.."
- హిందువుల జోలికొస్తే తలలు నరికేయండి..!?
- ఇదెక్కడి పద్ధతి.!? ఆటవిక న్యాయం కూడా ఇలా ఉండదు కదా...
- లౌకికవాదం భిన్నత్వంలో ఏకత్వం అనే పదాలకి అర్థం తెలియదా..!?
- ఉచిత ఆయుధాలు పంపిణీ చేసిన నేతలపై కేసులు నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు..



✍ కడారి శ్రీనివాస్
జయభేరి సీనియర్ జర్నలిస్ట్,
98489 62799
కవి రచయిత, గాయకుడు,
తెలంగాణ ఉద్యమకారుడు,
గిడుగు రామ్మూర్తి అవార్డు గ్రహీత

✍ జయభేరి, హైదరాబాద్ :

ప్రజాస్వామ్య దేశంలో పూర్తిగా మతపరమైన వ్యవస్థగా మారిపోతుంది. విద్వేషాలతో రెచ్చగొట్టే పనులకు శ్రీకారం చుడుతుంది ఎవరో ఇప్పుడు ప్రతి ఒక్కరు ఆలోచన చేసుకోవాలి. ఆహార పంపిణీ, ఉచిత మెడిసిన్ పంపిణీ, ఉచిత దుప్పట్ల పంపిణీ, ఉచిత మందు పంపిణీ, ఎలక్షన్ వస్తె ఉచిత నోట్ల పంపిణీ.. ఇలాంటి ఉచిత పంపిణీ మాత్రమే మనం చూశాం.. కానీ తాజాగా ఉచిత ఆయుధాల పంపిణీ చేసింది హిందూ రక్షా దళ్.. అంటే కేవలం తమను తాను రక్షించుకోవడానికి అనే ఒక ట్యాగ్ లైన్ తగిలించి పచ్చిగా ఢిల్లీ షాలిమార్ గార్డెన్ లో ఉచితంగా కత్తులు గొడ్డళ్లు పంచుతూ అవి ఎలా వాడాలో కూడా హిందూ రక్షదళ్ ఉచిత ఆయుధాల పంపిణీ చేస్తూ ఆయుధాలు తీసుకున్న వారికి శిక్షణ కూడా ఇచ్చింది..
స్వతంత్ర భారతదేశంలో ఇలాంటి దారుణాలు మనం చూస్తామని కలలో కూడా అనుకోలేదు. భిన్నత్వంలో ఏకత్వం అన్న పదానికి అర్థం లేకుండా పోతుంది. స్వతంత్ర భారతదేశంలో స్వతంత్రంగా బ్రతికే అవకాశం కూడా లేకుండా పోతుంది అని చెప్పడానికి ఇదో పెద్ద ఉదాహరణ... కానీ హిందూ రక్షాధాలు మాత్రం బంగ్లాదేశ్ లో జరిగిన ఘటన మళ్లొకసారి జరిగితే హిందువులంతా మేల్కొనాలి అందుకే ఆత్మ రక్షణ కోసం ఆయుధాలు పంపిణీ చేశామని సంకలు గుద్దుకుంటున్న ఇది ఎంతవరకు సబబు అని ఎవ్వరికి వారు ప్రశ్న వేసుకోవాలి. మతపరంగా హింసను రేపే కార్యక్రమాలు ఎవరు చేసినా అది చట్టరీత్యా నేరం.. కానీ గత మూడు దఫాలుగా అధికారం దక్కించుకున్న కేంద్రం ఆ దిశగా మరే ఇతర మతస్తులు భారతదేశంలో ఉండకుండా పూర్తిగా ఇది హిందూ దేశం హిందువులే ఇక్కడ బ్రతకాలి అని శాసించినట్టుగానే ఇప్పటికే చాప కింద నీరులా పూర్తిగా ఇతర మతస్తుల మనోభావాలు దెబ్బతీసేలా అనేక విధ్వంసకర చర్యలకు పాల్పడుతున్నారు. తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతూ చక్కెరలు కొడుతున్న ఈ ఉచిత ఆయుధాల పంపిణీ కేంద్ర ప్రభుత్వం అసలు పనిచేస్తుందా లేక హిందూ దేశంగా మార్చడానికి కంకణం కట్టుకుందా? అన్న సందేహం కాదు వాస్తవ నగ్నచిత్రం ప్రతి ఒక్కరిని ఆలోచింపజేస్తుంది.
ఈ దేశంలో ఎంతోమంది త్యాగధనులు దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పిస్తే ఆనాడు స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొనని వారు కూడా మేము దేశ సేవకులం దేశం కోసం మేము ప్రాణాలర్పించినమని అబద్ధపు కూతలతో జై భారత మాత అంటుంటే నిజంగా భారతమాత గర్భశోకం పెంచినట్టు కాదా...
ఈ దేశం పూర్తిగా హిందువులే ఉండాలా? ఇతర మతస్తులు ఎవరు ఉండకూడదా? ఉంటే వారిని ఆయుధాలతో నరికి చంపాలా? నియంతృత్వ పాలనలో భారతదేశం నెట్టబడుతోందా? ఒకవైపు భారత దేశంలో నక్సలిజాన్ని కూకటి వేళ్ళతో పెకిలించి వేస్తామని అడవుల్లో ఎంతోమంది బిడ్డలను కాల్చి చంపుతున్న ఈ దేశ ప్రజల్లో చలనం మాత్రం రావట్లేదు. నిప్పుతో చెలగాటం ఆడుతున్న రాజకీయ పార్టీలు అధికారం కోసం అడవుల్ని నాశనం చేస్తూ ప్రజల్ని కాల్చి చంపుతున్న ఈ దేశం మౌనందాలుస్తోంది! త్యాగధనుల ఆశయాలు వారి ప్రాణ త్యాగాలు ఒక మత చాందసవాద చేతుల్లోకి వెళ్ళుతోంది. నిర్లజ్జగా ని సిగ్గుగా పట్ట పగలు రాష్ట్ర రాజధానిలో ఆయుధాలు పంచుతుంటే ఈ ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయి! మీడియా కంటబడి దుమ్మెత్తి పోసిన తర్వాత గాని ఉచిత ఆయుధాల పంపిణీ చేసిన వారిపై కేసులు నమోదు కాలేదు అంటే ఇంతకంటే ఈ భారత దేశంలో ఇంకేం కావాలి.
ఉచిత ఆయుధాల పంపిణీ కత్తులు గొడ్డళ్లు అందజేసిన ఆయా హిందూ సంఘం నేతలు ఈ దేశానికి ఏం సమాధానం చెప్తారు. వాళ్లను పెంచి పోషిస్తున్నది ఎవరు? అసలు సమస్య మతం అదొక్కటేనా? మనుషులు మానవత్వం సహోదర ప్రేమ ఇవన్నీ అవసరం లేదా! భారతదేశ భిన్నత్వంలో ఏకత్వం లౌకికవాదం అనే సూత్రాలను గురించి వీరు రాజ్యాంగం పై అవగాహన వీరికి ఉందా? అసలు ఎలక్షన్లో సజావుగా సాగుతున్నాయా? ఏకధాటిగా విజయం సాధించడానికి అసలు కారణాలేంటి? ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా ప్రజలకు సేవ చేస్తాం అని చెప్పడమే కానీ ఆ దిశగా పనిచేసిన అనేక ఆరోపణలు మూటగట్టుకుంటున్న ఈ తరుణంలో రాజకీయ పార్టీలన్నీ ఏదో ఒక రంగు జెండాను కప్పుకొని భారత దేశ ప్రజలను మోసం చేయడమే కాదా! ఇవాళ ఆయుధాల పంపిణీ జరిగింది రేపు ఇంకేం జరగబోతుంది? అన్న ఆలోచన వస్తేనే దేశం మత చాందసవాదులతో మారణ హోమంగా మారబోతుందా అన్న అనుమానం కలుగుతుంది.
హిందూ రక్షాధాల్ పట్ట పగలే ఆయుధాల పంపిణీ చేసింది అంటే ఏ సంస్కృతికి నిదర్శనం? ఇదేనా సనాతన ధర్మం? ఏం నేర్పింది ధర్మశాస్త్రం! మనుషులంతా సమానమే అంటూ శాస్త్రాలు వేదాలు ఘోషిస్తున్న కులమతాలు మలమూత్రాల వంటివి అని ఎందరో మహానుభావులు చెబుతున్న జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని వాటిని ఆసరాగా తీసుకొని ఆయుధాలు పంపిణీ చేయడం అడవి మనుషులు చేసే పని కాదా!? ఇదేనా మన సంస్కృతి భారతీయ సాంప్రదాయ పోకడలు ఇలానే ఉన్నాయా! ఇంకా మనం ఆదిమానవుల ప్రవర్తిస్తే జంతువులకు మనుషులకు తేడాలు ఏంటి? అనే వాదన ప్రజల్లో బలంగా నానుతోంది. ఇప్పటికే దేశంలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులను ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు దేశ సరిహద్దుల్లో యుద్ధం వాతావరణం నెలకొంటుంది. ఎన్నికల ప్రచారంలోనే భారత జవాన్లు శత్రుదేశాల సైనికులను చంపేస్తుంటారు మన సైనికులు చనిపోతుంటారు. ఇలా చెప్పుకుంటూ పోతే గడచిన కేంద్ర అధికారంలో ఎన్నో అవలక్షణాలు స్పష్టంగా కనిపిస్తున్న ఎవరు నోరు మెదపడం లేదు? నాకెందుకులే అనుకుంటే రేపు మన ఇంటి పైనే దాడి జరగొచ్చు మన మిత్రులే హత్యకు గురి కావచ్చు. తస్మాత్ జాగ్రత్త ఆటవిక న్యాయం కూడా ఇంత నీచంగా తయారవ్వదు. 80 ఏళ్ల స్వతంత్ర భారత వానికి దగ్గర పడుతున్న ఇంకా ఈ మానవారాన్యంలో జంతువుల పోకడలు మతపరమైనటువంటి ఘర్షణలు రాకుండా ఉండడానికి భారతదేశంలో రక్షణ వ్యవస్థ ఉంది. అంతేకానీ ఎవరికి ఇష్టం వచ్చినట్టు ఆయుధాలు ఉచితంగా పంపిణీ చేస్తూ పోతే ఈ దేశం సర్వనాశనం అయిపోక తప్పదు.. ఇది బాధతో అంటున్న మాటే కానీ ఎవ్వరిపై దురాభిప్రాయం నాకు లేదు.. సర్వేజనా సుఖినోభవంతు అని నేర్చుకున్నాం... అంతేకానీ నేనే ఉండాలి నా మతమే ఉండాలి అనుకునే అంత మూర్ఖత్వం మన దేశ ప్రజలకు ఎప్పుడు పోతుందో ఏమో అన్న బాధ ఆవేదన కలుగుతోంది.

## యాదాద్రిలో ఏం జరుగుతోంది

- ఈవో వెంకట్రావు రాజీనామాపై ఎన్నో అనుమానాలు
- అధికారులకు కొరరాని కొయ్యగా మారిన వెంకట్రావు
- రాజకీయ ఒత్తిళ్లే రాజీనామాకు కారణమంటూ జోరుగా ప్రచారం
- కొంతకాలంగా ఈవో, స్థానిక ఎమ్మెల్యే మధ్య విభేదాలున్నాయంటూ వార్తలు



✍ జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 01:

తెలంగాణ ప్రసిద్ధి క్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో అసలు ఏం జరుగుతుందో అర్థం కాని విచిత్ర పరిస్థితి ఉంది. ఆలయ ఈవో వెంకట్రావు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడంపై ఎన్నో అనుమానాలు తలెత్తుతున్నాయి. 8 నెలలు క్రితం ఈవోగా బాధ్యతలు చేపట్టిన వెంకట్రావు ఆలయాభివృద్ధిలో తన మార్క్‌ను చూపించాడని చెప్పవచ్చు. కానీ అదే ఆయన కొంప ముంచిందని,అందుకే ఆలయ అధికారులు,స్థానిక ఎమ్మెల్యే ఆయనపై కక్షకట్టారని, రాజకీయ ఒత్తిళ్లతోనే రాజీనామా చేయించినట్లు సమాచారం. ఆలయ అధికారులకు, అధికార పార్టీ నేతలకు వెంకట్రావు అనుకూలంగా లేడని,ఆలయంలో జరిగే విషయాలు,కీలక నిర్ణయాలను సైతం ఎమ్మెల్యేకు తెలియకుండా తీసుకుంటున్నాడని, అందువల్లే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వెంకట్రావు రాజీనామాకు ఒత్తిడి తెచ్చినట్లు వార్తలు గుప్పుమంటున్నాయి. ఇష్టమొచ్చినట్లు దర్శనాలు చేయిస్తున్నారని డిప్యూటీ ఈవోతో పాటు ఏఈవోలు, సూపరింటెండెంట్లతో పాటు పలువురు ఉద్యోగులను కొన్ని రోజుల క్రితం వెంకట్రావు మందలించాడని తెలిసింది. అప్పటి నుంచి ఆలయ ఈవోను ఎలాగైనా పంపించాలని స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు వెంకట్రావుపై ఇష్టమొచ్చినట్లు చెప్పినట్టు,దాంతో ఈవో, స్థానిక ఎమ్మెల్యే మధ్య కొంతకాలంగా విబేధాలు నడుస్తున్నాయని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఆలయంలో స్వామివారికి ఇప్పటి వరకు వచ్చిన ఆదాయం,ఖర్చులు,బంగారం, నగలు,ఇటీవల విదేశాల్లో జరిగిన స్వామివారి కల్యాణోత్సవాల ద్వారా వచ్చిన ఆదాయం,తదితర వివరాలు కూడా వెంకట్రావు ఆలయ అధికారులను, అర్చకులను అడిగినట్లు, దీంతో అధికారులు తమ ఉద్యోగానికి ఎసరు వస్తుందనే భయంతో రాజకీయ నేతలతో కలిసి వెంకట్రావు రాజీనామాకు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఆలయ అభివృద్ధిలో కొన్ని కీలక నిర్ణయాలను స్థానిక ఎమ్మెల్యేకు తెలియకుండా నేరుగా సీఎం రేవంత్‌రెడ్డి, దేవాదాయశాఖ ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తున్నాడనే రాజకీయ నేతలు,స్థానిక ఎమ్మెల్యే ఆగ్రహానికి ఓ కారణంగా తెలుస్తోంది. ఏదేమైనా 8 నెలల కాలంలో వెంకట్రావు ఆలయాభివృద్ధితో తన వంతు పాత్ర పోషించాడని మాత్రం చెప్పవచ్చు.

**వర్తక సంఘం హస్తం..**

ఈవో వెంకట్రావు రాజీనామాపై ఆలయ వర్తక సంఘం హస్తమున్నట్లు తెలుస్తోంది. కొండపైన కొబ్బరికాయలు రూ.100కి అమ్ముతున్నట్లు ఇటీవల తీవ్ర ఆరోపణలు రావడంపై ఆలయ ఈవో వర్తక సంఘంపై మండిపడినట్లు తెలుస్తోంది. అందుకే ఈవోగా వెంకట్రావు ఉంటే తమ వ్యాపారానికి అడ్డుగా వస్తాడని భావించిన వర్తకసంఘం సభ్యులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

**ముగ్గురు ఈవోలా..?**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే యాదాద్రి ఆలయానికి ముగ్గురు ఈవోలు మారారు. గత ప్రభుత్వం మహాద్భుతంగా నిర్మించిన యాదగిరిగుట్టను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసిందని ఇప్పటికే అనకుంటున్న ప్రజలకు వెంకట్రావు రాజీనామాతో మరింత ఊతం దొరికినట్లైంది. రెండేళ్లలో యాదగిరిగుట్ట ఆలయాభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని,అభివృద్ధి పేరుతో తూతూ మంత్రంగా దృష్టి సారిస్తుంది తప్పా చేసిందేమీ లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా స్థిరమైన ఆలయ ఈవోను నియమించి యాదాద్రి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు.

## భారీగా పెరిగిన కమర్షియల్ గ్యాస్

కంపెనీలు జనవరి 1, 2026 నుంచి కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ల కొత్త రేట్లను అమలులోకి తెచ్చాయి. ఈ ధరల పెరుగుదల నేరుగా హోటళ్లు, రెస్టారెంట్లు, చిన్న వ్యాపారులపై ప్రభావం చూపనుంది.

**హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నైలలో ఎంత పెరిగాయి!**

కొత్త రేట్ల ప్రకారం, రాజధాని ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ఇప్పుడు రూ. 1580.50కి బదులుగా రూ. 1691.50కి లభిస్తుంది. కోల్‌కతాలో దీని ధర రూ. 1684 నుంచి రూ. 1795కి పెరిగింది. ముంబైలో గతంలో రూ. 1531.50కి లభించిన సిలిండర్ ఇప్పుడు రూ. 1642.50కి చేరింది. చెన్నైలో దీని ధర రూ. 1739.50 నుంచి రూ. 1849.50కి పెంచబడింది. హైదరాబాద్‌లో దీని ధర రూ. 1,912.50కి పెరిగింది. గతంలో డిసెంబర్ 1, 2025న కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధరలలో కోత విధించారు. ఆ సమయంలో ఢిల్లీ, కోల్‌కతాలో రూ. 10, ముంబై, చెన్నైలలో రూ. 11 వరకు ఉపశమనం కల్పించారు.అంతేకాకుండా, నవంబర్ 2025 మొదటి తేదీన కూడా 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధరలను తగ్గించారు. అప్పుడు ఢిల్లీలో ధర రూ. 1595.50 నుంచి రూ. 1590కి, కోల్‌కతాలో రూ. 1700.50 నుంచి రూ. 1694కి, ముంబైలో రూ. 1547 నుంచి రూ. 1542కి, చెన్నైలో రూ. 1754.50 నుంచి రూ. 1750కి తగ్గించారు. కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధరలలో నిరంతరం మార్పులు జరుగుతుండగా, గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధరలు చాలా కాలంగా స్థిరంగా ఉన్నాయి. 14 కిలోల గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్ ధరలు ఏప్రిల్ 2025 స్థాయిలోనే కొనసాగుతున్నాయి. ప్రస్తుతం గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్ హైదరాబాద్‌లో రూ.905, ఢిల్లీలో రూ. 853, కోల్‌కతాలో రూ. 879, ముంబైలో రూ. 852, చెన్నైలో రూ. 868కి లభిస్తోంది. నూతన సంవత్సర ప్రారంభంలో కమర్షియల్ సిలిండర్ల ధరలు పెరగడంతో ఆహార పదార్థాలు, ఇతర సేవల ధరలు కూడా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

## అస్త్రాలు.. శస్త్రాలు.. రెడీ

సవాల్ విసురుతున్నారని డౌట్ పడుతున్నారట బీఆర్ఎస్ లీడర్లు. బాస్ సభకు వెళ్తే మంచిదా.? లేకపోతే ప్రెస్‌మీట్లకే పరిమితమైతే బెటరా అనే డైలమాలో ఉన్నారట కారు పార్టీ ముఖ్యనేతలు. 2వ తేదీ నుంచి జరిగే సమావేశాలకు గులాబీ బాస్ హాజరవుతారన్న టాక్ వినిపిస్తోంది. దీంతో ఈ సారి అసెంబ్లీ సెషన్ రసవత్తరంగా జరగనుందని పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చ జరుగుతోంది. ప్రతిపక్ష నేత హోదాలో కేసీఆర్ సభకు వచ్చి చర్చల్లో పాల్గొంటారన్న ప్రచారం సామాన్య జనంలో క్యూరియాసిటీని పెంచుతోంది.అయితే కేసీఆర్ అసెంబ్లీకి వస్తే పరిస్థితులు ఎలా ఉంటాయోనన్నదానిపై గులాబీ లీడర్లు ఆందోళన చెందుతున్నారట. కేసీఆర్ గౌరవానికి సభలో భంగం వాటిల్లే ఛాన్స్ ఉందని గులాబీ పార్టీ ముఖ్యనేతలు ఆవేదన చెందుతున్నట్లు తెలంగాణ భవన్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కారు పార్టీ లీడర్ల ఆందోళనకు సీఎం రేవంత్ రెడ్డి మాట తీరే కారణమంటున్నారు.కేసీఆర్ పేరు వింటేనే సీఎం రేవంత్ రెడ్డి ఒంటికాలిపై లేస్తున్నారు. కేసీఆర్ పేరును ప్రస్తావించి మరీ విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారు సీఎం. అంశం ఏదైనా కేసీఆర్ పేరును ప్రస్తావించి తీవ్రస్థాయిలో మండి పడుతూ వస్తున్నారు రేవంత్. అయితే సీఎం అడ్డూ అదుపు లేకుండా..కేసీఆర్‌ను విమర్శిస్తే ఆయన గౌరవానికి భంగం కలిగే అవకాశం ఉందని బీఆర్ఎస్ నేతలు కంగారు పడుతున్నారట.రేవంత్‌కు కౌంటర్ ఇచ్చేందుకు మైక్ కట్ చేయకుండా కేసీఆర్‌కు మాట్లాడే అవకాశం ఇస్తారా లేరా అన్న డౌట్ కూడా వ్యక్తం చేస్తున్నారు గులాబీ పార్టీ నేతలు. కేసీఆర్‌ను అవమానించేందుకే అసెంబ్లీకి రావాలని పదే పదే సవాల్ విసురుతున్నారని, అందుకే బాస్ సభకు వెళ్తే బావుంటుందా..వెళ్లకపోవడమే మంచిదా అన్న ఊగిసలాటలో ఉన్నారట కారు పార్టీ లీడర్లు.అయితే కేసీఆర్ సభకు హాజరుపై పూర్తిస్థాయిలో క్లారిటీ లేదు. నందినగర్ నివాసం నుంచి సార్ ఫాంహౌస్‌కు వెళ్లిపోయారు. దీంతో సభకు వస్తారా రారా అన్నది డౌటే. కానీ సభకు హాజరైతే మాత్రం ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవాలని డిసైడ్ అయ్యారట గులాబీ బాస్.తనను అవమానించేలా మాట్లాడినా.. అధికార పక్షం నేతలు నోరు జారినా..ఎక్కడా టెమ్ట్ కావొద్దని బీఆర్ఎస్ లీడర్లకు ఇండైరెక్ట్‌గా డైరెక్షన్స్ ఇచ్చారట. ఒకవేళ కాంగ్రెస్ నేతలు స్థాయి దిగజారి..తన పరువుకు నష్టం కలిగించేలా బిహేవ్ చేస్తే ఏం చేయాలో.. తనకు తెలుసు అన్నట్లుగా నేతలతో చెప్పుకొచ్చారట కేసీఆర్.సభకు రావాలంటూ సవాల్ విసిరి..వ్యక్తిగత విమర్శలు చేశారని ఎక్స్‌పోజ్ చేసి అసెంబ్లీ నుంచి వాకౌట్ చేయాలనే వ్యూహం కూడా ఉందట. అందుకే ఈ సారి పరీక్ష మనకు కాదు..అధికార పక్షానికే అంటున్నారట గులాబీ బాస్. వాళ్ల ఓపిక..తీరిక..మనమ్ మాత్రం సబ్జెక్ట్ తోనే కొడుతాం..పాయింట్ టు పాయింట్ మాట్లాడుతాం..ఎవరేంటో ప్రజలే డిసైడ్ చేస్తారు..డోంట్ వర్రీ అంటూ లీడర్లకు దిశానిర్దేశం చేశారట కేసీఆర్. సార్ సభకు వెళ్తే చర్చలు..వాగ్వాదాలు ఎలా ఉంటాయో చూడాలి మరి.

# కొత్త సంవత్సరం సందర్భంగా యాదగిరిగుట్టలో పోటెత్తిన భక్తులు

- శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారిని దర్శించుకున్నతెలంగాణ రాష్ట బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు

**జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 01:**



తెలంగాణ ప్రసిద్ధి క్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. గురవారం నూతన సంవత్సరం కావడంతో స్వామి,అమ్మవార్ల దర్శనానికి వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చారు. కొత్త సంవత్సరం తొలి రోజు స్వామి,అమ్మవార్లను దర్శించుకోవడంతో తమ జీవితాల్లో సంవత్సరమంతా ఆనందం ఉంటుందని భక్తుల నమ్మకం. తెలంగాణ రాష్ట్రం పాటు ఏపీ, కర్ణాటక,తమిళనాడు తదితర రాష్ట్రాలకు నుండి తరలివచ్చిన భక్తులతో యాదగిరి కొండ నిండిపోయింది. శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి కొండపైన,కొండ కింద పలు ప్రాంతాల్లో ఎటు చూసినా భక్తుల రద్దీ కనిపించింది. స్వామి వారి దర్శన క్యూలైన్లు, ప్రసాద విక్రయ కేంద్రాలు, గదుల విచారణ కార్యాలయం, టికెట్ల విక్రయ కేంద్రాలు, పార్కింగ్,బస్టాండ్,పుష్కరిణి, తలనీలాలు సమర్పించే కేంద్రం, శ్రీ సత్యనారాయణ వ్రత మండపంతో పాటు పరిసర ప్రాంతాల్లో భక్తులు సందడి చేశారు. అశేషంగా తరలివచ్చిన భక్తులు స్వామి,అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి ఉచిత దర్శనానికి 5 గంటలకు,సర్వ దర్శనానికి 3 గంటల సమయం పట్టినట్లు ఆలయ అధికారులు తెలిపారు.



### కొనసాగుతున్న నిత్యపూజలు..

శ్రీలక్ష్మీనరసింహస్వామి వారికి నిత్యపూజలు కొనసాగుతున్నాయి. గురువారం తెల్లవారుజామున ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతం, అర్చనను శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనాలకు అనుమతించారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్న భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరిగిన శ్రీసత్యనారాయణస్వామి వ్రత పూజలతో పాటు పలు సేవల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కొండపైన కొలువైన శ్రీపర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాతగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాసోత్సవాల సందర్భంగా తెల్లవారుజామున గోదాదేవికి తిరుప్పావై వేదోక్తంగా నిర్వహించారు. మహిళా భక్తులు మంగళహారతులతో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

### యాదగిరీశుడికి భారీగా ఆదాయం..

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి గురువారం వివిధ శాఖల నుంచి భారీగా ఆదాయం వచ్చింది. నిత్యరాబడిలో భాగంగా స్వామి,అమ్మవార్లకు రూ.50,11,920 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ప్రధాన బుకింగ్ ద్వారా రూ.1,70,400,బ్రేక్ దర్శనం ద్వారా రూ.5,44,200, శ్రీసత్యనారాయణ వ్రతాల ద్వారా రూ.1,11,000, రూ.150 వీఐపీ దర్శనం ద్వారా రూ.7,95,000, కొండపైకి వాహన ప్రవేశం ద్వారా రూ.8,19,500, సువర్ణ పుష్పార్చన ద్వారా రూ.99,000,ప్రసాద విక్రయం ద్వారా రూ.20,01,980, కల్యాణకట్ట ద్వారా రూ.78,000తోపాటు వివిధ శాఖలు,పాత గుట్ట ఆలయం ద్వారా ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు.

### స్వామివారిని దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని తెలంగాణ రాష్ట్ర బీసి సంక్షేమ, రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దర్శనార్థం యాదగిరిగుట్టకు వచ్చిన ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు స్వామి వారి జ్ఞాపికను,లడ్డు ప్రసాదన్ని అందజేశారు. అంతకు ముందు యాదగిరిగుట్టకు వచ్చిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య స్వాగతం పలికారు. మంత్రికి దగ్గరుండి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దర్శనాన్ని చేయించారు. ఆయన వెంట యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంతరావు, యాదగిరిగుట్ట తహసీల్దార్ గణేష్ నాయక్,ఆర్టీఏ కమిటీ మెంబర్ ఆకుల నర్సింహ్మ, అభీ,కాంగ్రెస్ నేతలు పోత్నాక్ ప్రమోద్‌కుమార్, ప్రదీప్, గుండ్లపల్లి భరత్ గౌడ్, చీర శ్రీశైలం,మిట్ట చందర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభం
- హాజరైన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి
- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే, అధికారులు, నాయకులు
- ఎమ్మెల్యేపై ప్రిన్సిపల్ ప్రశంశసల వర్షం
- విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే తదితర శాఖల అధికారులు మీడియా ప్రతినిధుల భోజనం

**జయభేరి, షాద్ నగర్, జనవరి 01 :**



ఆకలితో చదువుకునే అవసరం లేకుండా విద్యార్థులకు కడుపునిండా అన్నం పెడతాను.. వారికి అవసరమైన సదుపాయాలన్నింటిని అందిస్తాను.. నాకు కావలసింది వాళ్ళ విజయం.. ఆశించిన ఫలితం.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని గురువారం ఆయన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, పట్టణ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, మండల ఎమ్మార్వో నాగయ్య, రూరల్ సిఐ శ్రీనివాస్, పలువురు ఎస్సైలు, కాంగ్రెస్ సీనియర్ నేతలు సయ్యద్ సాదిక్, ఎండి ఖాదర్ గోరి అదేవిధంగా మీడియా ప్రతినిధులు, కళాశాల లెక్చరర్లు, స్థానిక నాయకులు విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ వివిధ గ్రామాల నుంచి చదువుల కోసం వచ్చే పేద విద్యార్థుల కోసం నాయకులందరితో కలిసి ఈ మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. అంతేకాకుండా కళాశాలకు అవసరమైన సదుపాయాలన్నిటిని కల్పిస్తానని, విద్యార్థుల చదువుకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని వెల్లడించారు. దాతల సహకారంతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం త్వరలోనే పూర్తవుతుందని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ప్రస్తుతం కళాశాలలో విద్యార్థుల సంఖ్య 500 నుంచి 1000 వరకు చేరుకుందని, ఇది తాము సాధించిన విజయంగా భావిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి తదితరులు భోజనాలు చేశారు.

# కొత్త సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో విరసిల్లాలి

- షాద్ నగర్ నియోజకవర్గ పట్టణ ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు
- ఎసిపి లక్ష్మీనారాయణ, సిఐ విజయ్ కుమార్
- రోడ్డు ప్రయాణంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి
- మద్యం సేవించి వాహనాలు నడపరాదు
- సంక్రాంతి సందర్భంగా సెలవులకు వెళ్లే ప్రజలు ఆభరణాలు, డబ్బు బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలి
- శాంతిభద్రతల కోసం పట్టణంలో 24 గంటలు పోలీసుల నిఘా ఉంటుందన్న ఏసీపి

**జయభేరి, షాద్ నగర్, జనవరి 01 :**




నూతన సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో విరసిల్లాలి.2026 నూతన సంవత్సర సందర్భంగా షాద్ నగర్ పట్టణ ప్రజలకు ఎసిపి లక్ష్మీనారాయణ, సిఐ విజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎసిపి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో కొత్త ఆశలు ఆశయాలు నెరవేరాలని అన్నారు. కొత్త కాంతులతో ఆర్థికంగా అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలనీ అన్నారు. రోడ్డు ప్రయాణం చేసే ప్రయాణికులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని అన్నారు. ప్రజల రక్షణ కోసం పోలీసు అధికారుల ఆధ్వర్యంలో జనవరి 1వ తేదీ నుండి 31 వరకు చేపడుతున్న అవగాహన కార్యక్రమం ప్రతి ఒక్కరూ బాధ్యతతో ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా బంధువుల ఇలలోకి వెళ్లే ప్రజలందరూ తమ ఆభరణాలను,డబ్బు బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకుని, ఇంటికి పటిష్టమైన తాళాలు వేసి వెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా సిఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ... నూతన సంవత్సరంలో ప్రజల జీవితాలు చిరునవ్వుతో మెలగాలని అన్నారు. పోలీసు అధికారులు ప్రజల రక్షణ కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉండి శాంతిభద్రతలకు ఆటకం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసు అధికారుల ఆధ్వర్యంలో జరిగే ప్రతి కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తామని అన్నారు. ప్రజల రక్షణ కోసం పోలీసు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఎక్కడ ఏ అభద్రత జరిగిన ప్రజలు పోలీసులను ఆశ్రయించాలని ఆయన పేర్కొన్నారు.



# పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- కొత్త సంవత్సరంలో మీ కలలన్నీ సాకారం కావాలి
- కష్టాలు తొలగిపోయి జీవితం సుఖమయం కావాలి
- టియూడబ్ల్యూజే (ఐజేయూ)రాష్ట్ర మాఫీషియల్ కమిటీ కన్వీనర్ పేపర్ శ్రీనివాస్

**జయభేరి, షాద్ నగర్, జనవరి 01 :**

కష్టాలు తొలగి ప్రజలందరి జీవితాలు సుఖమయంతో ముందుకు కొనసాగాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర మఫీషియల్ మీడియా కన్వీనర్ పేపర్ శ్రీనివాస్ అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాలచక్రం వేగంగా పరిగెడుతోంది. కళ్లు మూసి తెరిచేలోపు ఏడాది గడిచిపోతోంది. పాత జ్ఞాపకాలను, అనుభూతలను వెనక్కి నెడుతూ.. కొత్తఆశలతో నూతన సంవత్సరం 2026 వచ్చింది మనం ఆగినంత మాత్రాన కాలం ఆగదు కదా! పాత జ్ఞాపకాలను, అనుభవాలను భద్రపరుచుకుంటూ,కొత్త ఆశలతో, ఆశయాలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుదాం అని అన్నారు. ఈ నూతన సంవత్సరములు ప్రజల అనుకున్న అన్ని రంగాలలో విద్య, ఉద్యోగం, వ్యాపారం, అన్ని రంగాలలో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ప్రజలు ఆరోగ్యంతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషంతో ఉండాలని పేపర్ శ్రీనివాస్ అన్నారు.

# నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు

- 2026 నూతన సంవత్సరంలో ప్రతి ఇంటిలో వెలుగులు నిండాలి
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

**జయభేరి, షాద్ నగర్, జనవరి 01 :**

నూతన సంవత్సరంలో ప్రతి ఇంటిలో వెలుగులు విరిసిల్లాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... 2026 నూతన ఆంగ్ల సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో విరసిల్లాలని, ఆర్థికంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అన్నారు.



# ఎమ్మెల్సీ కోదండరాం సార్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు

- డాక్టర్ చీమ శ్రీనివాసరావు, కొండ కింది సురేందర్ రెడ్డి

**జయభేరి, మేడిపల్లి :**

తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం సార్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు, రాష్ట్ర కోఆర్డినేటర్ కొండకింది సురేందర్ రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గుండు దయానంద్ లు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోదండరాం సార్ మాట్లాడుతూ కోటి ఆశలు ఐక్యతతో ఈ ఏడాదిని స్వాగతిద్దాం. ఉద్యమకారులం అందరం ఏకతాటిపై నిలబడి ప్రజా ప్రభుత్వం ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చటానికి ప్రయత్నిస్తాను అని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఉద్యమకారులకు,రాష్ట్ర ప్రజలకు అందరికీ మంచి జరగాలని సుఖశాంతులతో మరిన్ని విజయాలు సాధించాలని 2026 సంవత్సరం ఉద్యమకారుల జీవితాల్లో వెలుగు నింపాలని ఆశిస్తున్నాను. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ జగన్ యాదవ్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా స్వామి, కన్వీనర్ కిరణ్, మీడియా కన్వీనర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలతో స్పార్క్ హాస్పిటల్ 2026 క్యాలెండర్




**జయభేరి, మేడిపల్లి :**

ఉప్పల్ డీపో సమీపంలోని స్పార్క్ హాస్పిటల్ యాజమాన్యం, నూతన సంవత్సర సందర్భంగా 2026 సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించింది. ఈ క్యాలెండర్‌లో హాస్పిటల్ సేవలు, ఆరోగ్య చిట్కాలు ఉన్నాయి.హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ వై. మహేశ్ రెడ్డి మాట్లాడుతూ, "2026లో అందరూ ఆకాంక్షించినట్లు,అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాము" అని శుభాకాంక్షలు తెలిపారు.డాక్టర్ ఆర్.శ్రీను, డైరెక్టర్లు ఎమ్. రామ్ రెడ్డి, డాక్టర్ బి. శ్రీనివాస్, డాక్టర్ ఎమ్. రాఘునందన్ రెడ్డి, డాక్టర్ జె. రవి, డాక్టర్ ఎస్. ఊమా మహేశ్వరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా బోడుప్పల్ మాజీ మేయర్ పుట్టినరోజు వేడుకలు



**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా నగర పరిధిలోని శ్రద్ధ చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్ నందు మైనార్టీ సోదరులు మహమ్మద్ యాకూబ్, సమి, అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో సుమారు 30 మంది చిన్నారులకు అన్నదాన వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా చిన్నారులు కేక్ కట్ చేసి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. సమాజ సేవే లక్ష్యంగా తన పుట్టినరోజు సందర్భంగా మైనార్టీ సోదరులు ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని అలాగే అందుకు సహకరించిన శ్రద్ధ చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులకు తోటకూర అజయ్ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేస్తూ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# సర్పంచ్ ల సమస్యల పరిష్కారానికి కృషి

- యాదగిరిగుట్ట మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు మంగ సత్యనారాయణ



**జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 01:**

యాదగిరిగుట్ట మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా మల్లాపురం గ్రామ సర్పంచ్ మంగ సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యాదగిరిగుట్టలోని బీర్ల నిలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సమక్షంలో యాదగిరిగుట్ట మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు అందరూ కలిసి ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యాదగిరిగుట్ట సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మంగ సత్యనారాయణను, సర్పంచుల ఫోరం కమిటీ సభ్యులను ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మంగ సత్యనారాయణ మాట్లాడుతూ సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యాదగిరిగుట్ట సర్పంచుల ఫోరం మండల ఉపాధ్యక్షుడిగా మాసాయిపేట గ్రామ సర్పంచ్ కళ్లెం జహంగీర్ విజయ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఒగ్గు రవళిరాణా,సహాయ కార్యదర్శిగా చిన్న గౌరాయపల్లి సర్పంచ్ భోగలక్ష్మీనారాయణ, కోశాధికారిగా లప్ప నాయక్ తండా సర్పంచ్ గాశీరాం నాయక్ ఎన్నుకున్నారు. ఆయా గ్రామాల సర్పంచులు లింగస్వామి, చిన్నం మమత శ్రీనివాస్,సర్పంచ్ సరిత భాస్కర్, ఆరె రమేష్, కన్నాయి రోజా, ఉపసర్పంచ్ దుంబాల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మాజీ సర్పంచ్ బీర్ల శంకర్, డీసీసీ మాజీ చీఫ్ అండెం సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు బందారపు బిక్షపతి, ఎరుకుల హేమేందర్ గౌడ్, ఆరే రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై భద్రంగా ప్రయాణించండి

- షాద్ నగర్ లో ఘనంగా జాతీయ రోడ్డు భద్రత పోస్టర్ ఆవిష్కరణ
- షాద్ నగర్ ఉప రవాణా శాఖ అధికారి వాసు ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పోస్టర్ ఆవిష్కరణ
- హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ
- కార్యక్రమంలో షాద్ నగర్ టౌన్ సిఐ విజయ్ కుమార్, నందిగామ సిఐ ప్రసాద్, కొత్తూరు సిఐ నరసయ్య



**జయభేరి, షాద్ నగర్, జనవరి 01 :**

రోడ్డుపై భద్రతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉప రవాణా శాఖ అధికారి వాసు ఆధ్వర్యంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అదేవిధంగా షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ జాతీయ రోడ్డు భద్రత మహోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షాద్ నగర్ పట్టణ సిఐ విజయ్ కుమార్, నందిగామ సిఐ ప్రసాద్, కొత్తూరు సీఐ నరసయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. ప్రజలకు ఆరోగ్యంతో పాటు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు భద్రత కూడా అంతే ముఖ్యమని అన్నారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు భద్రంగా ప్రయాణిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని పాటించాలని సూచించారు.
షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులు రోడ్డు భద్రతలు పాటించాలని సూచించారు. రోడ్లపై అభద్రతగా వాహనాలను నడిపే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రోడ్డుపై ప్రయాణించేవారు ప్రతి ఒక్కరు కూడా బాధ్యతగా ప్రయాణించి తమ యొక్క గమ్య స్థలాలను సురక్షితంగా చేరాలని అన్నారు. అదేవిధంగా మైనర్ పిల్లలు వాహనాలు నడిపితే వారిపై అదే విధంగా తల్లిదండ్రులపై కఠినమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. రోడ్డు యొక్క భద్రత ప్రమాణాలను పాటించకుండా ఎదుటివాళ్లను ఇబ్బందులు గురి చేస్తే పోలీసులకి ఫిర్యాదు చేయాలని వెల్లడించారు. అదే విధంగా అతివేగంగా వాహనాలను నడపడం వల్ల ఎన్నో ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. గమ్యం చేరాలంటే అతివేగమే పరిష్కారం కాదని అన్నారు. రోడ్డుపై భద్రత ప్రమాణాలను పాటించి సురక్షితంగా తమ యొక్క గమ్యాలను చేరుకోవాలని సూచించారు. షాద్ నగర్ ఉప రవాణా శాఖ అధికారి వాసు మాట్లాడుతూ.. జాతీయ రోడ్డు భద్రతా మహోసయోత్సవాల సందర్భంగా స్కూల్ విద్యార్థుల నుండి అత్యున్నత స్థాయి అధికారుల వరకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కార్యక్రమాలు, రోడ్డు భద్రతలో పాటించవలసిన సూచనలు జాగ్రత్తలు భద్రతాపరమైన అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఉప రవాణా శాఖ అధికారి వాసు తెలిపారు. భద్రతతో కూడిన గమ్యం కుటుంబానికి సురక్షితమైనదని ఉప రవాణా శాఖ అధికారి వాసు వెల్లడించారు. షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత పోస్టర్ ఆవిష్కరించిన సందర్భంగా పలు సూచనలు తెలియజేశారు. జాతీయ రోడ్డు భద్రతపై జనవరి 1, 2026 నుండి జనవరి 31, 2026 వరకు రోడ్డు భద్రత కార్యక్రమాలు పటిష్టంగా చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రయాణికులు ఇంటికి సురక్షితంగా చేరి తమయొక్క కుటుంబంతో ఆనందంగా ఉండాలనే సంకల్పంతో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ యొక్క రోడ్డు భద్రత మహోత్సవంకి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఆర్టీఏ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనము నందు అధ్యక్షుడు NVT K శ్రీశైలం యాదవ్, కోశాధికారి కృష్ణ కిషోర్ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అధ్యక్షుడు NVT మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో దేవరకొండ నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని క్రీడాకారులు కళాకారులు ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, భాస్కర్ రెడ్డి, రాపోలు నిరంజన్, తాళ్ల సురేష్, సన్నీ, జగదీశ్వర్ ఆచారి, వంగూరు వెంకటేశ్వర్లు, బొడిగ వెంకటేష్, K సుజిత్ ,అంజి, యాదవ్ అనిల్ శేఖర్ భాస్కర్ ,రాజు ,చైతన్య, గోపి, సురేష్, క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటర్ జాబితా విడుదల



**జయభేరి, దేవరకొండ :**

మున్సిపాలిటీ వార్డుల వారీ ముసాయిదా ఓటరు జాబితా విడుదల గురువారం ముసాయిదా జాబితా పురపాలక సంఘ కార్యాలయంలో ప్రకటించిన కమిషనర్, దేవరకొండ మున్సిపాలిటీ మున్సిపల్ కార్యాలయం , రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, కలెక్టరేట్ లో జాబితా అందుబాటులో ఓటరు వివరాల్లో మార్పులు చేర్పులు అభ్యంతరాలకు పురపాలక సంఘ కార్యాలయంలో ఫిర్యాదుల కేంద్రంలో (హెల్ప్ డెస్క్) స్వీకరించబడును ఓటర్లు రాజకీయ పార్టీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ విజ్ఞప్తి చేసినారు.

## నూతన సంవత్సరం వేడుకలు Rk సేవా ఫౌండేషన్



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ నియోజకవర్గం BRS నాయకులు వడ్త్య రమేష్ సమక్షంలో నూతన సంవత్సరం వేడుకలు Rk సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ, సభ్యులు వడ్త్య రమేష్ ని శాలువాతో సన్మానించి కేక్ కటింగ్ చేయించడం జరిగింది.అనంతరం ఫౌండేషన్ చేస్తున్న సేవాలను అభినందనలు తెలిపి ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉప అధ్యక్షులు కరాటే మాస్టర్ శ్రీను, ఎండీ అన్వార్, ప్రధాన కార్యదర్శి పొట్ట విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ రామకృష్ణ,గుండాల వెంకట్ యాదవ్, మాకబుల్, తొంగరి ప్రతాప్,సద్దాం తదితరులు పాల్గొన్నారు.


## ఎమ్మెల్యే మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు




**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ ఎమ్మెల్యే చమకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే లకు మేడ్చల్ నాయకులు నూతన సంవత్సరం సందర్భంగా గురువారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పర్ట్ సెక్యూరిటీ సంస్థ డైరెక్టర్ ప్రదీప్ సింగ్, మేడ్చల్ మాజీ ఎంపీపీ పద్మ జగన్ రెడ్డి లు ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి లను శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసిన మాజీ కౌన్సిలర్ అమరం జైపాల్ రెడ్డి



**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి చమకూర మల్లారెడ్డిని గుండ్లపోచంపల్లి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరం సందర్భంగా మాజీ కౌన్సిలర్ అమరం జైపాల్ రెడ్డి మల్లారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి కొత్తసంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పెంటయ్య, బండారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ దగ్గర ఆశీర్వాదం తీసుకున్న ఓర్సు ముత్యాలు

**జయభేరి, డిండి :**

డిండి మండలం వావిల్ కోల్ (వడ్డరి గూడెం) బి ఆర్ఎ స్ పార్టీ అధ్యక్షులు ఓర్సు ముత్యాలు నూతన సంవత్సరం సందర్భంగా కెసిఆర్ ను కలిసి ఆశీర్వాదం తీసుకున్న ఓర్సు ముత్యాలు.

## డిండి కి ప్రత్యేక బస్సు కల్పించిన ఆర్టీసీ డిఎం




**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ ఆర్టీసీ మినీ బస్ స్టేషన్ నుంచి డిండి మండల కేంద్రానికి రాత్రి 8 గంటలకు నూతనంగా బస్ సౌకర్యం కల్పించినట్లు డిపో మేనేజర్ విజయకుమారి గురువారం తెలిపారు. ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు ప్రతి రోజు రాత్రి 8 గంటలకు దేవరకొండలో బయలుదేరి వయా చెర్కుపల్లి మీదుగా డిండికి చేరుకుంటుందని అన్నారు. మరుసటి రోజు ఉదయం 5.15 గంటలకు డిండి నుంచి బయలుదేరుతుందన్నారు. ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వాలీబాల్ జట్టు అసిస్టెంట్ కోచ్ గా ప్రశాంత్ కుమార్

**జయభేరి, మేడ్చల్ :**

పూడూర్‌కిష్టాపూర్ డివిజన్ పరిధి పూడూర్ గ్రామానికి చెందిన నిమ్మల ప్రశాంత్ కుమార్ కు తెలంగాణ రాష్ట్ర వాలీబాల్ జట్టు అసిస్టెంట్ కోచ్ స్థానం లభించింది. కిష్టాపూర్ లోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న ప్రశాంతకుమార్ ను 72వ సీనియర్ నేషనల్ వాలీబాల్ ఛాంపియన్ షిప్ లో పాల్గొనే పురుషులు, మహిళల జట్టుకు అసిస్టెంట్ కోచ్ గా నియమిస్తూ తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి హన్మంత్ రెడ్డి ఉత్వర్వులు జారీ చేశారు. ఈ నెల 4వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసిలో జరిగే ఛాంపియన్ షిప్ పోటీలో రాష్ట్ర వాలీబాల్ జట్టుకు తన సేవలు అందించనున్నాడు. నేషనల్ వాలీబాల్ జట్టుకు అసిస్టెంట్ కోచ్ గా నియామకమైన ప్రశాంత్ కుమార్ ను మల్లారెడ్డి కళాశాల చైర్మెన్ మల్లారెడ్డి, యాజమాన్యం, పూడూర్ గ్రామస్తులు అభినందించారు.

## ఆర్టీసీ డిపోలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు

**దేవరకొండ :**




దేవరకొండ ఆర్టీసీ డిపోలో గురువారం రోడ్డు భద్రతా మాసోత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు డిపో మేనేజర్ విజయకుమారి తెలిపారు. ముఖ్య అతిథిగా దేవరకొండ ఎస్ఐ నారాయణరెడ్డి హాజరై మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. అందరి సహకారంతోనే రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని పలు సూచనలు చేశారు. డిపో మేనేజర్ విజయకుమారి మాట్లాడుతూ రోడ్డు భద్రతకు ఆర్టీసీ సంస్థ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. డిపోలో ఎప్పటికప్పుడు డ్రైవర్లకు రోడ్డు భద్రతపై ప్రత్యేక శిక్షణతో అవగాహన కల్పిస్తూ.. జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితమని అన్నారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎంఎఫ్ వెలుగు కృష్ణయ్య, వెల్ఫేర్ బోర్డు మెంబర్స్ పాపరాజు, సమద్ తదితరులు పాల్గొన్నారు.

## పోటీ చేసిన సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల లెక్కలు సమర్పించాలి

**జయభేరి, తుర్కపల్లి, జనవరి 01:**



గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా తుర్కపల్లి మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ అభ్యర్థులుగా పోటీలో నిలిచిన అభ్యర్థులందరూ మూడవ తారీకు రోజున ఎన్నికల ఖర్చుల లెక్కలు సమర్పించాలని ఎంపీడీవో లెంకల గీతారెడ్డి తెలిపారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ 3 వ తేదీన ఎన్నికల వ్యాయ పరిశీలకులు తనిఖీకి వస్తున్నందున సర్పంచిగా పోటీ చేసిన అభ్యర్థులు తమ తమ ఖర్చుల వివరాలు, బ్యాంకు స్టేట్మెంట్ జిరాక్స్ తో పాటు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం5 గంటల వరకు రైతు వేదిక నందు సమర్పించవలసిందిగా కోరారు.

## మెదక్ లో ఇండస్ట్రియల్ జోన్

**జయభేరి, మెదక్, జనవరి 1:**




మెదక్ జిల్లా కొండాపూర్ ఇండస్ట్రియల్ పార్కు తెలంగాణను పారిశ్రామిక హబ్‌గా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తోంది. రూ. 1,000 కోట్ల పెట్టుబడితో 64 పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. వీటిలో 36 ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయి. ఈ పరిశ్రమల ద్వారా స్థానిక యువతకు 5,000 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.తెలంగాణను పారిశ్రామిక హబ్‌గా మార్చే దిశగా మెదక్ జిల్లా కొండాపూర్ ఇండస్ట్రియల్ పార్కు కీలక కేంద్రంగా మారుతోంది. ఇక్కడ దాదాపు రూ. 1,000 కోట్ల భారీ పెట్టుబడితో నిర్మించిన పరిశ్రమలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. కొండాపూర్ పారిశ్రామికవాడలో మొత్తం 64 పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు లభించాయి. వీటిలో ఇప్పటికే 36 పరిశ్రమలు తమ భవన నిర్మాణాలు, యంత్రాల అమరికను పూర్తి చేసుకున్నాయి. ఇవి కార్యకలాపాలు ప్రారంభిస్తే, స్థానిక యువతకు భారీగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. తక్షణమే 5,000 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. మిగిలిన 28 పరిశ్రమలు కూడా నిర్మాణ దశలో ఉన్నాయని, అవి కూడా పూర్తయితే ఉపాధి సంఖ్య రెట్టింపు అవుతుందని పేర్కొన్నారుపరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో జాప్యం జరగకూడదని మంత్రి అధికారులను ఆదేశించారు. పారిశ్రామిక అవసరాలకు సరిపడా విద్యుత్తును సరఫరా చేయడంలో తలెత్తుతున్న సాంకేతిక ఇబ్బందులను నెల రోజుల్లోగా పరిష్కరించాలని టీజీఐఐసీ అధికారులను ఆదేశించారు. ఇండస్ట్రియల్ పార్కును జాతీయ రహదారితో కలిపే అప్రోచ్ రోడ్డు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉంటేనే ఉత్పత్తుల ఎగుమతి, దిగుమతులు సులభమవుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రభుత్వం చూపిస్తున్న చొరవ పట్ల కొండాపూర్ పారిశ్రామికవేత్తల సంఘం ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు. మంత్రిని కలిసిన వారిలో సంఘం అధ్యక్షుడు కె. శ్రవణ్ కుమార్, ఉపాధ్యక్షుడు ఎం. శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుమతులను త్వరగా మంజూరు చేయడం, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం వల్ల పెట్టుబడులు పెట్టడానికి ఉత్సాహంగా ఉన్నామని వారు తెలిపారు.హైదరాబాద్‌కు సమీపంలో ఉండటం, జాతీయ రహదారుల అనుసంధానం మెరుగ్గా ఉండటంతో మెదక్ జిల్లా పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇప్పటికే ఉన్న ఫార్మా, ఇంజనీరింగ్ రంగాలతో పాటు కొత్తగా వస్తున్న ఈ 64 పరిశ్రమలు జిల్లా ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చనున్నాయి. ప్రభుత్వం కూడా 'సింగిల్ విండో' సిస్టమ్ ద్వారా పరిశ్రమలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుండటంతో కొండాపూర్ ప్రాంతం త్వరలోనే ఒక మేజర్ ఇండస్ట్రియల్ జోన్‌గా అవతరించనుంది.



## ఆ విషయంలో నా భార్యకు ప్రామిస్ చేశాను..

టాలీవుడ్ ఇండస్ట్రీలో హిట్టు కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నాడు హీరో నందు. చాలా కాలం తర్వాత ఆయన హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ సైక్ సిద్ధార్థ్. వరుణ్ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో యామినీ భాస్కర్, ప్రియాంక రెబెకా శ్రీనివాస్ వంటి తారలు ప్రధాన పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి పాజిటివ్ టాక్ వచ్చింది. న్యూయర్ సందర్భంగా విడుదలైన ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తుంది. రానా స్పిరిట్ మీడియా, నందునెస్ కీప్ రోలింగ్ పిక్చర్స్‌పై శ్రీ నందు, శ్యామ్ సుందర్ రెడ్డి తుడి నిర్మించిన ఈ చిత్రానికి అడియన్స్ నుంచి పాజిటివ్ రివ్యూస్ వస్తున్నాయి. ఈ క్రమంలో నందు మాట్లాడుతూ.. 18 సంవత్సరాలుగా సినీరంగంలో ఉన్నానని.. తనకు డబ్బు కంటే గౌరవమే ముఖ్యమని అన్నారు. తన జడ్జ్మెంట్ ఎంతవరకు కరెక్ట్ అనేది తెలుసుకోవడానికి నిర్మాతగా మారానని చెప్పుకొచ్చారు. అలాగే తాను నటించిన అగ్లీ స్టోరీ అనే సినిమా ఫిబ్రవరిలో విడుదల కానుందని తెలిపారు. తన డ్రింకింగ్ కెరియర్ గురించి చెప్పుకొచ్చారు. తన కజిన్స్ ద్వారా మందు అలవాటైందని.. బయట ఫ్రెండ్స్ ఎవరూ లేరని అన్నారు. తాను మునుగుతున్నా కాబట్టి.. తనతోపాటు తన వాళ్లను సైతం ముంచేస్తున్నానని అన్నారు. ప్రేమ, పెళ్లి, పిల్లలు.. అలాగే తన డ్రింకింగ్ కెరియర్ కూడా ఒక్కో మెట్టూ ఎక్కుతూ వచ్చిందని అన్నారు. బయట ఎక్కడ పడితే అక్కడ తాగనని.. తాగి డ్రైవ్ చేయనని తన భార్య గీత మాధురికి ప్రామిస్ చేశానని అన్నారు. ఆ విషయంలో జాగ్రత్తగా ఉంటానని.. వోడ్కా తాగుతుటే వీళ్లు పిల్లనాకోడు కుల్రా అంటున్నారని.అందుకే విస్కీ తాగమని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం నందు నటించిన సైక్ సిద్ధార్థ్ సినిమాకు అడియన్స్ నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తుంది. దాదాపు 18 సంవత్సరాలుగా సినీరంగంలో సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తున్న నందు.. ఇప్పుడు బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అడియన్స్ ముందుకు వస్తున్నారు.

## 'ధురంధర్' చిత్రానికి కేంద్రం షాక్.. 'బలోచ్' పదంపై సెన్సార్ కత్తెర!



బాక్సాఫీస్ వద్ద రికార్డుల సునామీ సృష్టించిన రణ్‌వీర్ సింగ్ 'ధురంధర్' సినిమాకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కీలక ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో వివాదాస్పదంగా మారిన కొన్ని డైలాగులతో పాటు, పదాలను తక్షణమే తొలగించాలని లేదా మ్యూట్ చేయాలని ఆదేశించినట్లు సమాచారం. ఈ సినిమాలో తరచుగా వినిపించే 'బలోచ్' అనే పదాన్ని మ్యూట్ చేయాలని మంత్రిత్వ శాఖ ఆదేశించింది. సినిమాలో అక్షయ్ ఖన్నా పోషించిన రెహమాన్ డకైట్ పాత్రను 'బలోచ్ ప్రజల మెస్సయ్య'గా చిత్రీకరించారు. అలాగే రణ్‌వీర్ సింగ్ పాత్ర (హంజా) కూడా తాను అదే సామాజిక వర్గానికి చెందినవాడినని చెబుతాడు. ఈ ప్రస్తావనలపై అభ్యంతరాలు వ్యక్తమవ్వడంతో ఈ మార్పు చేసినట్లు సమాచారం. అలాగే ఈ సినిమాలో సంజయ్ దత్ చెప్పిన ఒక వివాదాస్పద డైలాగ్ (మొసలినైనా నమ్మవచ్చు కానీ, బలోచ్‌ను నమ్మకూడదు) అనే దానిపై బలోచ్ కమ్యూనిటీ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే సదరు డైలాగ్‌ను కూడా సవరించినట్లు తెలుస్తోంది. జనవరి 1 నుంచి థియేటర్లలో పాత వెర్షన్‌కు బదులుగా ఈ సవరించిన కొత్త వెర్షన్ ప్రదర్శించాలని డిస్ట్రిబ్యూటర్లు, థియేటర్ యాజమాన్యాలకు కేంద్రం ఈమెయిల్ పంపినట్లు తెలుస్తుంది. డిసెంబర్ 5, 2025న విడుదలైన ఈ చిత్రం ఇండియాలో రూ.722 కోట్లు రాబట్టగా.. వరల్డ్ వైడ్‌గా రూ.1100 కోట్ల మైలురాయిని దాటి 2025 బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది.



## కొత్త సంవత్సరంలో కొత్త కొత్తగా అనుపమ..

బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ ముద్దుగుమ్మ అ, ఆ సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి, మొదటి సినిమతోనే అందరి మనసు దోచేసుకుంది. ఈ మూవీలో ఈ అమ్మడు సెకండ్ హీరోయిన్‌గా, నాగవల్లి పాత్రలో తన అద్భుతమై నటనతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. దీంతో ఈ సినిమా తర్వాత ఈ చిన్నదానికి తెలుగులో అవకాశాలు క్యూకట్టాయి. ఈ మూవీ తర్వాత శర్వానంద్ శతమానం భవతి సినిమాలో హీరోయిన్‌గా నటించి మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఇక ఈ మూవీ తర్వాత ఉన్నది ఒక్కటే జిందగీ, కృష్ణార్జున యుద్ధం, హలో గురు ప్రేమ కోసమే,రాక్షసుడు, 18 పేజీస్, సీతాకోక చిలుక, ఈగల్, టిల్లు స్క్వేర్ , కిష్కంద పురి, పరదా వంటి సినిమాల్లో నటించింది. ముఖ్యంగా ఈ బ్యూటీ టిల్లు స్క్వేర్ మూవీలో తన గ్లామర్‌తో ప్రతి ఒక్కరి మనసు దోచేసింది. దీని తర్వాత అనుపమ చాలా సినిమాల్లో నటించి, బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకుంది. వరసగా సినిమాలు చేస్తూ ఫల్ బిజీ బిజీగా గడిపేస్తుంది. అయితే ఈ అమ్మడు వరసగా సినిమాలు చేస్తూ, బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకుంటూ దూసుకెళ్తున్నప్పటికీ, ఈ బ్యూటీ మాత్రం స్టార్ హీరోయిన్‌గా తన సత్తా చాటలేకపోయింది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటే ఈ బ్యూటీ తాజాగా కొత్త సంవత్సరం సందర్భంగా కలర్ ఫుల్ డ్రెస్‌లో కనిపించి, తన అభిమానులకు అందాల విందునిచ్చింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.



## స్టార్ హీరోయిన్‌గా సెట్ కాలేకపోయింది..

సినీరంగుల ప్రపంచంలో నటిగా గుర్తింపు తెచ్చుకోవాలనుకుంది. నటిగా తెరంగేట్రం చేసేందుకు టాప్ MNC కంపెనీలో సాఫ్ట్ వేర్ జాబ్ సైతం వదిలేసింది. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన మొదట్లోనే వరుసగా బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకుంది. అందం, అభినయంతో అడియన్స్ హృదయాలు గెలుచుకుంది. కానీ ఈ బ్యూటీకి ఆశించిన స్థాయిలో అవకాశాలు మాత్రం రావడం లేదు. ప్రస్తుతం ఈ అమ్మడు సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? తనే ప్రియాంక జవాల్కర్. విజయ్ దేవరకొండ నటించిన టాక్సీవాలా సినిమాతో హిట్టు అందుకుంది. ఈ మూవీతో తెలుగులో ఒక్కసారిగా పాపులర్ అయ్యింది. అందంతోపాటు అమాయకత్వంతో ప్రేక్షకులను కట్టిపడేసింది. ఆ తర్వాత కిరణ్ అబ్బవరం నటించిన ఎస్ఆర్ కళ్యాణ మండపం సినిమాతో మరో హిట్టు ఖాతాలో వేసుకుంది. ప్రస్తుతం ఈ అమ్మడు సినిమాలు లేకపోవడం సహాయ నటిగా నటించేందుకు రెడీ అయ్యింది. చివరగా టెల్లు స్క్వేర్ చిత్రంలో కనిపించింది. ప్రియాంక జవాల్కర్.. అచ్చ తెలుగమ్మాయి. 1992లో నవంబర్ 12న ఏపీలోని అనంతపురంలో మరాఠీ కుటుంబంలో జన్మించింది. హైదరాబాద్ నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీలో చదువుకుంది. అనంతరం అమెరికాలోని ఓ MNC కంపెనీలో సాఫ్ట్ వేర్ జాబ్ చేసింది. నటనపై ఆసక్తితో మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. తర్వాత నెమ్మదిగా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. కలవరమాయే సినిమాతో నటిగా తెరంగేట్రం చేసిన ఈ బ్యూటీ.. అప్పుడు కేవలం రూ.6000 పారితోషికం తీసుకుంది. ఆ తర్వాత టాక్సీవాలా సినిమాతో నటిగా గుర్తింపు తెచ్చుకుంది. గ్లామర్ పాత్రలలో నటించేందుకు రెడీగా ఉన్నప్పటికీ ఈ బ్యూటీకి ఆశించిన స్థాయిలో అవకాశాలు రావడం లేదు. ప్రస్తుతం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్న ఈ అమ్మడు నిత్యం ఏదోక పోస్ట్ చేస్తుంది.

## విక్టరీ వెంకటేశ్ పక్కన హీరోయిన్‌గా, ఫ్రెండ్‌గా మెప్పించిన స్టార్ హీరోయిన్ ఎవరో తెలుసా?




వెండితెరపై కొన్ని కాంబినేషన్లు ఎప్పటికీ మర్చిపోలేం. ముఖ్యంగా విక్టరీ వెంకటేశ్ సరసన నటించిన హీరోయిన్ల జాబితా చూస్తే ఒక స్పెషల్ క్రేజ్ కనిపిస్తుంది. అయితే, ఆ స్టార్ హీరోయిన్ ఒకప్పుడు ఆయనతో కలిసి డ్యూయెట్లు పాడింది..

కుర్రకారు గుండెల్లో సెగలు రేపింది. కాలం మారింది.. అదే నటి కొన్నేళ్ల తర్వాత అదే హీరోకు ఫ్రెండ్ మారి మెప్పించింది. ఒకప్పుడు ప్రేమికులుగా చూసిన కళ్లే, తర్వాత వారిని స్నేహితులుగా చూసి ఎమోషనల్ అయ్యాయి. ఇంతకీ ఆ వెర్సటైల్ యాక్ట్రెస్ ఎవరో, ఆ సినిమాలు ఏంటో తెలుసుకుందాం.

### ముద్దుల ప్రియుడిగా రొమాన్స్..

తొంభైల కాలంలో తెలుగు ఇండస్ట్రీని ఒక ఊపు ఊపిన జోడీ అది. కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన 'ముద్దుల ప్రియుడు' సినిమాలో వీరిద్దరి కెమిస్ట్రీ అద్భుతంగా పండింది. ఈ సినిమాలో ఆ హీరోయిన్ గ్లామర్, ఆమె డ్యాన్సులు అప్పట్లో ఒక సంచలనం. ముఖ్యంగా ఈ సినిమాలోని పాటలు ఇప్పటికీ ఎక్కడో ఒకచోట వినిపిస్తూనే ఉంటాయి. ఆ సమయంలో వెంకీకి పర్ఫెక్ట్ జోడీగా పేరు తెచ్చుకున్న ఈ బ్యూటీ, తర్వాతి కాలంలో పవర్ ఫుల్ పాత్రలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారు. ఆ సినిమా తర్వాత ఈ జోడీ నటించిన ధర్మచక్రం, చిన్నబ్బాయి కూడా ప్రేక్షకులను అలరించాయి.

### తులసిలో స్నేహబంధం..

కొన్నేళ్ల తర్వాత బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన 'తులసి' సినిమాలో ఈ కాంబినేషన్ మళ్ళీ వెండితెరపై మెరిసింది. కానీ ఈసారి సీన్ మారింది. ఒకప్పటి ప్రేమికులు ఈ సినిమాలో స్నేహితులుగా కనిపించారు. ఆమె రమ్యకృష్ణ. అవును. అద్భుతమైన నటనతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రమ్యకృష్ణ, తులసి సినిమాలో వెంకటేశ్‌కు స్నేహితురాలిగా నటించి అందరినీ ఆకట్టుకున్నారు.

### నటనలో వైవిధ్యం..

రమ్యకృష్ణ కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా కూడా తన సత్తా చాటుతున్నారు. వెంకటేశ్‌తో కలిసి చేసిన సినిమాలు ఆమె కెరీర్‌కు మంచి బూస్టప్ ఇచ్చాయి. 'ముద్దుల ప్రియుడు'లో ప్రేమికురాలిగా ఎంత అల్లరి చేసిందో, 'తులసి'లో డాక్టర్ క్యారెక్టర్‌లో స్నేహితురాలిగా అంతటి హుందాతనాన్ని ప్రదర్శించింది. ఈ మార్పును ప్రేక్షకులు కూడా చాలా పాజిటివ్‌గా రిసీవ్ చేసుకున్నారు. వెంకటేశ్, రమ్యకృష్ణ మధ్య ఉన్న ఆఫ్ స్క్రీన్ బాండింగ్ కూడా చాలా గొప్పది. అందుకే తెరపై వారు ఏ పాత్రలో కనిపించినా సహజంగా ఉంటుంది.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**